# గ్రామ సచివాలయాలు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**పి.టి.యం మండలం, కాట్నగల్లు గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...**

జనసముద్రం న్యూస్,మదనపల్లి, జనవరి 17:





గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. పి.టి.యం మండలం కాట్నగల్లు గ్రామ సచివాలయాన్ని శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిత తనిఖీ నిర్వహించారు.

ఈ తనిఖీ లో భాగంగా సచివాలయం లోని హాజరు పట్టిక, వి.ఆర్.ఓ కి సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. సచివాలయంలోని విఆర్ఓ, సర్వేయర్ లతో జిల్లా కలెక్టర్... గ్రామంలో రెవెన్యూ శాఖ కు సంబంధించిన సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. దారి సమస్యలు, రీ సర్వే, మ్యుటేషన్ లు, తదితర రెవెన్యూ శాఖ కు సంబంధించిన సమస్యలు అన్ని గ్రామ సచివాలయం లోనే పరిష్కారం అయ్యే దిశగా పని చేయాలని, ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రం మరియు జిల్లా అధికారుల చుట్టూ తిరగకుండా వారి సమస్యలు గ్రామ స్థాయి లోనే ప్రజా పరిష్కారాల వేదిక నందు వారి సమస్యలను పరిష్కరించాలని, జిల్లా సచివాలయం నుండి అందుతున్న అర్జీల పై వెంటనే స్పందించి బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దేశించిన సమయంలోనే పరిష్కరించే దిశగా పని చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీ తో మాట్లాడుతూ.... గ్రామంలో ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణ జరుగుతోందా లేదా, మూడు నెలలకు ఒకసారి పంచాయతీ వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చెత్త సేకరించే సమయంలో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇచ్చే విధంగా వారికి అవగాహన కల్పించి చెత్తను ప్రతి రోజు సేకరించాలని తద్వారా చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా పాటించాలని గ్రామానికి సరఫరా చేస్తున్న నీళ్ల ట్యాంకు ప్రతి మూడు నెలలకి ఒక సారి శుభ్రపరచి ప్రజలకు మంచి నీరు అందించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల ద్వారా ఏర్పాటుచేసిన ప్రభుత్వ సేవలు అన్నిటిని ప్రజలకు సులభతరంగా అందజేయాలన్నారు. దీనితోపాటు రైతులకు తక్కువ పెట్టుబడితో లాభసాటి వ్యవసాయంనకు అవసరమైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించే విషయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ పాత్ర కీలకమన్నారు. సచివాలయ సిబ్బంది అందరూ ఉదయం మరియు సాయంత్రం ఫేస్ అటెండెన్స్ కచ్చితంగా వేయాలని ఆదేశించారు.

# బ్రదర్ జోసఫ్ తంబి ధన్యజీవి - బిషప్ జోసఫ్ రాజారావు

గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్





ఏసుక్రీస్తును సంపూర్ణముగా అనుసరించిన బ్రదర్ జోసఫ్ తంబి ధన్యజీవి అని విజయవాడ మేత్రాసనం పీఠాధిపతులు మహాఘన జోసెఫ్ రాజారావు తెలగతోటి తెలిపారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం, మానికొండ గ్రామములో బ్రదర్ జోసప్ తంబీ 81వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.విజయవాడ మేత్రానులు మహా, ఘన తెలగతోటి రాజారావు ఙఙ, ావీవీ, విజయవాడ మేత్రాసన పీఠాధిపతులు దివ్య పూజా బలిని సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జోసఫ్ తంబి నిజమైన దైవ సేవకునిగా జీవించి గొప్ప ఫ్రాన్సిస్ మఠవాసిగా కీర్తి పొందారన్నారు. బ్రదర్ జోసఫ్ తంబికి మానికొండ గ్రామంతో ప్రత్యక్షముగా విడదీయరాని అనుబంధం కలిగి ఉన్నారన్నారు. మానికొండ పరిసర ప్రాంతంలో ఏసుక్రీస్తు విశేష బోధనలను విస్తృతంగా ప్రచారం చేశారన్నారు. ఆయన జీవించి ఉండగా ఎన్నో అద్భుతాలు చేసారని, కుల, మత బేధాలు లేకుండా అందరిని ఆదరించాడు, ప్రేమించాడు. సామాన్య ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారితో కలిసి,మెలసి జీవిస్తూ సమయానుకూలంగా దైవ వాక్యం బోధించేవారు అన్నారు .అందుకే నేడు ఆయనను ఒక పునీతునిగా ఆదరిస్తున్నారు. తంబి పెద్దఆవుటపల్లి విచారణలో పనిచేస్తూ పరిసర ప్రాంత గ్రామాలైన కేసరపల్లి ఉప్పులూరు మానికొండ,తుట్టగుంట, ఆనందపురం, కొయ్యగూరపాడు, వట్లూరు తన బోధనలతో సామాన్యులకు దగ్గరయ్యాడు. బ్రదర్ జోసఫ్ తంబి అద్భుత వైద్యుడు,గొప్ప సంఘ సంస్కర్త, దైవ సేవకుడు అని కొనియాడారు. 1945 జనవరి 6వ తేదీన మానికొండ వచ్చిన బ్రదర్ జోసఫ్ తంబి జ్వరంతో ఆయన చివరి రోజులు ఇక్కడే గడిపారని పేర్కొన్నారు. బ్రదర్ జోసఫ్ తంబి మరణానంతరం కూడా నేటికీ లక్షలాది మందిని దైవం వైపు మళ్లించగలుగు తున్నారు. సమాజానికి ఆయన చేసిన ఆధ్యాత్మిక సేవకు గుర్తింపుగా 2007 జూన్24న దైవ సేవకుడు బిరుదుతో వాటికన్ (తిరు సభ) సత్కరించింది. పూజలో బ్రదర్ జోసఫ్ తంబి గాయక బృందం, మానికొండ గాయక బృందం ఆధ్యాత్మిక గీతాలను ఆలపించారు. పూజానంతరం, బిషప్ తెలగ తోటి జోసెఫ్ రాజారావును కీర్తి శేషులు చింతగుంట జోజియ్య కుటుంబ సభ్యులు రెవరెండ్ ఫాదర్ సీహెచ్ సురేష్ బాబు,విచారణ గురువులురెవరెండ్ ఫాదర్ లింగతోటి రత్న కిషోర్ సంఘ పెద్దలు, మరియు దళ,సభ్యులు,గాయక బృందం ఘనంగా సత్కరించి తంబి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా గురువారం

మధ్యాహ్నము 12 గంటలకు జోసెఫ్ తంబీ దేవాలయ ప్రాంగణములో జరిగిన అన్నసంతర్పణలో 25,00 మందిభక్తులు పాల్గొన్నారు. మధ్యాహనము 3 గంటలకు పళు ్ఫలముల వేలంపాట అనంతరము సాయంత్రం 6 గంటలకు తేరు ప్రదక్షణ,తంబి చిత్రపటం మానికొండ పురవీధులలో వైభవంగా ఊరేగించారు.రాత్రి 9 గంటలకు బ్రదర్ జోసఫ్ తంబి నాట్యమండలి వారిచే మగ్ధలేనా మరియా అనే బైబిల్ నాటక ప్రదర్శన జరిగింది.ఈ కార్యక్రమములో ఉపదేశి ఇట్ట జోసెఫ్,మానికొండ గ్రామప్రజలు మరియదళ సభ్యులు,సంఘ పెద్దలు తంబిభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల దోపిడీపై ఫిర్యాదు:

జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 17:-



అన్నమయ్య జిల్లా మదనపల్లి లోని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు పేద ప్రజల నుంచి నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా పేద ప్రజల రక్తాన్ని పీల్చుతున్నాయని, వీరికి కొందరు ప్రభుత్వ వైద్యులు వత్తాసు పలుకుతున్నారని బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షలు పునీత్ ఫిర్యాదు చేశారు. శనివారం మదనపల్లి డి ప్యూటీ డి.ఎం.హెచ్.ఓ ను కలిసి అవినీతి అక్రమాలపై వినతిపత్రం అందజేశారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

వైద్యుల కమీషన్ల దందా: మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కొందరు వైద్యులు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల నుండి భారీగా కమీషన్లు తీసుకుంటూ, చిన్నపాటి వ్యాధులకు కూడా సీటి, ఎంఆఐ, గర్భ వతుల కు అనవసరంగా స్కానింగ్‌లు రాస్తున్నారని ఆరోపించారు.

మీొఖ నిబంధనల ఉల్లంఘన:

ప్రభుత్వ ఆస్పత్రిలోనే ఉచితంగా లేదా తక్కువ ధరకే స్కానింగ్ సదుపాయాలు (ఒప్పందాలు) అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని రోగులకు సూచించ కుండా ఉద్దేశ పూర్వకంగా ప్రైవేట్ సెంటర్లకు పంపిస్తున్నారని మండిపడ్డారు.

అధిక ధరల వసూలు: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లలో సామాన్య, పేద ప్రజల వద్ద నుండి వేల రూపాయలు దండు కొంటూ.. అడ్డగోలుగా దోపిడీకి పాల్పడుతున్నాడని పేర్కొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం: గతంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, తనిఖీల పేరుతో వచ్చే కొందరు అధికారులు స్కానింగ్ సెంటర్ల యాజమాన్యాల వద్ద మామూళ్లు తీసుకుని వెను తిరుగుతున్నారే తప్ప, వారిపై ఎటువంటి కేసులు నమోదు గానీ చర్యలు తీసుకోవడం గాని లేదని విమర్శించారు.

బహుజన యువసేన డిమాండ్స్:

“పేద ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్న స్కానింగ్ సెంటర్లతో పాటు వారితో కుమ్మక్కైన ప్రభుత్వ వైద్యులపై తక్షణమే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలి.. లేని పక్షంలో బహుజన యువసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పుణీత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి వై ఎస్ నాయకులు నవీన్, ఆది, శశి, వినయ్, సాయికుమార్, కర్ణ, వెంకటేష్, లోకేష్, జగదీష్,

## విద్యావ్యాప్తికి తమ వంతు కృషి- ఫాదర్ చింతగుంట సురేష్ ఉంగుటూరు:



గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్



పేద వర్గాల్లో విద్యా వ్యాప్తికి తమ వంతు కృషి చేస్తున్నట్లు రెవరెండ్ ఫాదర్ చింతగుంట సురేష్ అన్నారు. కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం మానికొండకు చెందిన ఏపీఎస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి చింతగుంట జోజియ్య జ్ఞాపకార్థం గ్రామంలోని 247 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు, పెన్సిళ్లు జోజియ్య సతీమణి చింతగుంట మేరీ కనక చంటి,కుటుంబ సభ్యుల చేతులు మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఫాదర్ చింతగుంట సురేష్ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. చిన్నారులు తమ లక్ష్యసాధనకు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షంచారు. చిన్ననాటి నుండి బాగా చదివి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. చింతగుంట జోజియ్య విద్యపై మక్కువతో ఆయన మొదటి నుండి స్థానిక పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు,పెన్నులు, పెన్సిల్లు ఉచితంగా పంపిణీ చేసేవారని, విద్యతోనే పేదల తలరాతలు మారుతాయని,నమ్మి ఆయన చేపట్టిన ఈ సామాజిక సేవా కార్యక్రమం ప్రతిఏటా నిరంతరాయంగా కొనసాగించడానికి కుటుంబ సభ్యులు సంకల్పించడం హర్షణీయం అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు పరసా ఇస్మాయేలు మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగిగా ప్రజలకు మెరుగైన సేవలు అందించిన చింతగుంట జోజియ్య మరణానంతరం కూడా ప్రజల మనసుల్లో నిలిచి ఉండేలా వారి కుటుంబ సభ్యులు ఆయన చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో దాత చింతగుంట మేరీ కనక చంటి,కుటుంబ సభ్యులు చింతగుంట సతీష్,బోయిన సుభాష్ చెంద్ర బోస్ మట్టా సుప్రజా,కంకిపాటికీర్తి. మరియు కీర్తన.కాంద్రు సౌజన్య.గ్రామస్తులు , విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గొబ్బెమ్మ ఉత్సవాల్లో జనసేన నేతలు





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 17:

ఒంటిమిట్టలో సంక్రాంతి పండుగ చివరి రోజున గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే గొబ్బెమ్మ ఉత్సవాలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు పాల్గొని పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆవుల బాలయ్య గారి నిత్యానంద రెడ్డి, యనమదాల కిరణ్ కుమార్, మల్లేశ్వర రెడ్డి, ఆయవారయ్య, రైల్వే స్టేషన్ కుమార్ తో పాటు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు గొబ్బెమ్మ ఉత్సవాల్లో పాల్గొని మహిళలు, యువత, గ్రామస్థులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. మహిళలు ఏర్పాటు చేసిన గొబ్బెమ్మలను సందర్శించి వారి ఉత్సాహాన్ని ప్రశంసించారు. గ్రామీణ జీవనశైలికి ప్రతీకగా నిలిచే గొబ్బెమ్మ ఉత్సవాలు తరతరాలుగా కొనసాగుతున్న గొప్ప సంప్రదాయమని ఈ సందర్భంగా జనసేన నాయకులు పేర్కొన్నారు. ఆధునికత పేరుతో ఇలాంటి సంప్రదాయాలు కనుమరుగవుతున్న తరుణంలో వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.

ఈ తరహా ఉత్సవాలు గ్రామాల్లో సామాజిక ఐక్యతను పెంపొందించడమే కాకుండా, మహిళల సాంస్కృతిక ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువత ఈ సంప్రదాయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో జనసేన నాయకులు గ్రామ ప్రజలను ఆత్మీయంగా పలకరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వివరాలు.


జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.17.



గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం తలనీలాలు సమర్పించే భక్తులకు మరియు దూరప్రాంత భక్తులకు నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమమునకు శాశ్వత అన్నదాన విరాళముగా శ్రీ త్రిపురనేని పద్మావతి గారు మరియు శ్రీ వెంకటేశ్వర వరప్రసాద్ గారు 10,116/- మరియు కీర్తిశేషులు బొప్పన సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం వారి కుమారుడు స్వతంత్ర కుమార్ - స్వాతి దంపతులు రూ.11,111/- మరియు శ్రీ ద్రోణవల్లి మల్లికార్జున రావు , ద్రోణవల్లి శ్రీకాంత్ - తులసీ దంపతులు రూ.11,111/- వెరసి రూ. 32,338/- ముప్పై రెండు వేల మూడు వందల ముప్పై ఎనిమిది రూపాయల నగదు సొమ్మును ఆలయ కార్య నిర్వహణ అధికారి కందులు వేణుగోపాలరావు మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీ లింగం శివరామ ప్రసాద్ (చిట్టి బాబు) చేతుల మీదుగా ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షంలో అందజేసియున్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ దానాలలో గొప్పది అన్నదానం అని, శ్రీ స్వామి వారి దేవస్థానంలో ప్రతి శనివారం తలనీలాలు సమర్పించిన భక్తులకు మరియు దూరప్రాంత భక్తులకు ప్రథమ పాత్ర వహిస్తూ సదరు అన్నదాన కార్యక్రమము అత్యంత వైభవోపేతముగా భక్తుల సహాయ సహకారములతో నిర్వహించడం జరుగుచున్నది అని అంధులకు సహకరిస్తున్న ప్రతి ఒక్క భక్తునికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేసినారు. సదరు నగదు సొమ్మును దేవస్థాన పేరును గల బ్యాంకు నందు ఎఫ్. డి. ఆర్. గా జమ చేసి ప్రతి సంవత్సరం అందుపై వచ్చు వడ్డీ ద్వారా అన్నదాన కార్యక్రమము నిర్వహించబడుచున్నదని తెలియజేసినారు.

# నాగ వెంకట జాహ్నవి రెడ్డి 8, వ పుట్టినరోజు సందర్భంగా భారీ అన్నదానం

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జనవరి 17



ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా, ఓబులవారి పల్లి మండలం, చిన్న ఓరంపాడు గ్రామ నివాసులైన ముక్కా. ఆది నారాయణ రెడ్డి మరియు శ్రీమతి ముక్కా. రామ సుబ్బమ్మ గార్ల మనుమరాలు, అలాగే ఎన్.ఆర్.ఐ లండన్ నివాసులు గొప్ప దయా హృదయం గల ముక్కా. పూర్ణ చంద్ర రెడ్డి మరియు శ్రీమతి ముక్కా. శిరీష గార్ల ఏకైక ముద్దుల కుమార్తె చిన్నారి నాగ వెంకట జాహ్నవి రెడ్డి కి 8వ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 18/01/2026 మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్నదాన కార్యక్రమం జరిపిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి, డైరెక్టర్ లోకేష్ బాబు, వర్కింగ్ మేనేజర్ వర్కింగ్ మేనేజర్ దట్టమ్ రఘురామయ్య, వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్, జీవనజ్యోతి ఆనంద నిలయం భగవద్గీత బోధకులు విజయభారతిరెడ్డి, విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మక రెడ్డి మొదలగువారు ఒక ప్రత్యేక ప్రకటనలు పత్రికారంగానికి తెలిపారు

పుట్టినరోజులకు పెళ్లిరోజులకు మరి ఎన్నో శుభకార్యాలకు అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రత్యేకంగా తెలిపారు

# శ్రీ భ్రమరాంబమల్లేశ్వరస్వామికి రుద్రాభిషేకం మరియు గ్రామోత్సవం.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 16 ద్వారకాతిరుమల .



ప్రముఖ పుణ్యక్షత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షత్రపాలకుని గా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబమల్లేశ్వర స్వామి ఆలయంలో ముందుగా ఆలయాన్ని మామిడి తోరణాలతో అరటి బోదెలు పచ్చి పూల తో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి శనివారం మహన్యాసపూర్వకఏకాదశరుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయాన్నే గణపతి పూజ అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి ఆలయం ఆవరణలో నంది వాహనంపై స్వామి, అమ్మవార్లను ఉత్సవ మూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులు ఇచ్చారు. అనంతరం పురవీధుల్లో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.

